క్లుప్తంగా

క్యాలెండర్ల ఆవిష్కరణ



కురవి: సీరోలు, కురవి మండల శాఖల ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాధికారులు ఇస్లావత్ లచ్చిరాం, వాంకుడోత్ బాలాజీలు ఆవిష్కరించారు.

పెద్దవంగర: టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని విద్యావనరుల కార్యాలయంలో శుక్రవారం ఎంఈఓ బుధారపు శ్రీనివాస్‌తో కలిసి సంఘం మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ ఆవిష్కరించారు.

నర్సింహులపేట: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో శుక్రవారం టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ రామ్మోహన్ రావు ఆవిష్కరించారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈఓ శ్రీదేవి శుక్రవారం ఆవిష్కరించారు.

డోర్నకల్: స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు డి.ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి రమేష్, నాయకులు సీహెచ్ శ్రీధర్, వి.సీతారాములు పాల్గొన్నారు. జెడ్పీహెచ్ఎస్‌లో జరిగిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను హెచ్‌ఎం బండి నర్సింహరావు, సంఘం నాయకులు ఆవిష్కరించారు.

హమాలీల నిరసన

కేసముద్రం: తమ న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీలు శుక్రవారం మోకాళ్లపై కూర్చొని మండల కేంద్రంలో శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడల్లో పతకాలు

మహబూబాబాద్ అర్బన్: సీఎం కప్ క్రీడలు హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండోలో సంతోష్, 400 మీటర్ల రన్నింగ్‌లో అశ్వ సాయి పాల్గొని సిల్వర్ పతకాలను సాధించారని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్‌రావు శుక్రవారం తెలిపారు.

వానరానికి అంత్యక్రియలు

కేసముద్రం: ప్రమాదవశాత్తు మృతిచెందిన వానరానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్న ఘటన ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామంలో కోతులు కీచులాడుకోగా, ఓ వానరం ప్రమాదవశాత్తు భవనంపై నుంచి జారి ఇనుప చువ్వలపై పడింది. దీంతో దానికి తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు జీపీ సిబ్బందితోపాటు గ్రామస్తులు ఆ వానరాన్ని మేళతాళాల నడుమ వాహనంపై ఊరి చివరకు తీసుకెళ్లి ఖననం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దందా



డోర్నకల్: ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో దందాలు చేస్తున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడి సురేందర్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక కన్యాలాల్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన పార్టీ మండలస్థాయి సమావేశంలో మండల అధ్యక్ష పదవి కోసం ఆశావాహుల పేర్లను స్వీకరించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు బానోత్ గణేష్‌నాయక్, నాయకులు మాచర్ల నవీన్, సత్యనారాయణ, ఎస్‌కె రెహమాన్, పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు.

ఎంపీడీఓ కారు అద్దాలు ధ్వంసం

చిన్నగూడూరు: ఎంపీడీఓ కారు అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన మండలంలోని ఉగ్గంపల్లి గ్రామపంచాయతీలో జరిగింది. ఎంపీడీఓ రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం కలెక్టరేట్‌లో సమావేశం ఉందని మండలంలోని ఉగ్గంపల్లి జీపీ ఆవరణలో సాయంత్రం కారు పార్కింగ్ చేసి తన స్నేహితుడి కారులో వెళ్లినట్లు తెలిపాడు. శుక్రవారం ఉదయాన్నే జీపీకి వచ్చేసరికి కారు వెనుక భాగం అద్దాలు ధ్వంసం కాగా కారులో పెద్ద బండరాయి ఉందని తెలిపాడు. ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీఓ పేర్కొన్నాడు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

పెద్దవంగర: తొర్రూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు లయన్స్‌క్లబ్ మెంబర్ మన్నూరు కోటయ్య జన్మదినం సందర్భంగా రూ.15 వేలు విలువ చేసే పరీక్ష సామగ్రి, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కళాధర్, చిదిరాల నవీన్, వేణుమాధవ్, రామ్మోహన్, రత్నం పాల్గొన్నారు.

సావిత్రిబాయి జీవితం ఆదర్శప్రాయం

భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శ ప్రాయమని అన్నారు. అంటరానితనం పోవాలంటే విద్యతోనే సాధ్యమని, అక్షరాస్యతకు పునాదులు వేసిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కుతుందన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: కస్తూర్బాలో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న డీఈఓ రవీందర్‌రెడ్డి



నెల్లికుదురు: మేచరాజుపల్లిలో సన్మానిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్



మహబూబాబాద్: నివాళులర్పిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, తదితరులు



కేసముద్రం: కల్వల జెడ్పీహైస్కూల్‌లో..



నెహ్రూసెంటర్: ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో..



మహబూబాబాద్ రూరల్: రెడ్యాలలో..



మరిపెడలో..



గంగారంలో..



కురవిలో..



కురవి: సీరోలు మండలం చింతపల్లి హైస్కూల్‌లో..



గూడూరు బాలికల హైస్కూల్‌లో..



పెద్దవంగరలో..



మహబూబాబాద్ అర్బన్: బాలికల జూనియర్ కళాశాలలో..



గార్ల: సీపీఎం కార్యాలయంలో..

‘రైతుభరోసా’పై కాలయాపన సరికాదు

నెహ్రూసెంటర్: రైతు భరోసా పథకం కోసం కాలయాపన చేస్తూ మరోసారి దరఖాస్తులు చేసుకోవాలని సూచించడం సరికాదని అఖిల భారత యునైటెడ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. సంఘ సమావేశం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హామీలను అమలు చేయకుండా పథకాన్ని నీరుగారుస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖ వద్ద సమగ్ర సమాచారం ఉన్నప్పటికీ మరోసారి దరఖాస్తుల స్వీకరణ ఎందుకని ప్రశ్నించారు. రైతుభరోసా పథకాన్ని వెంటనే అమలు చేస్తూ, ఆరు గ్యారంటీల అమలుపై స్పష్టత ఇవ్వాలన్నారు. దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య, పాపారావు, రాములు, వెంకటనర్సు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రన్న

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

నెల్లికుదురు: మండలంలో నెలకొన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీపీఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, జిల్లా నాయకుడు బాబుగౌడ్‌తో కలిసి శుక్రవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్య తీసుకొని మండలంలోని రామన్నగూడెం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అందించి కాచికల్ నుంచి మేచరాజుపల్లి వరకు రోడ్డు పనులు పూర్తి చేసి బస్ సౌకర్యం పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో చైతన్య, రాజశేఖర్, కిరణ్, మధు, సమ్మయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మండలస్థాయి ఒలింపియాడ్ టెస్ట్



కురవి: ప్రశంస పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు



గార్ల: ప్రశంస పత్రం అందజేస్తున్న హెచ్‌ఎం

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం మండలస్థాయి ఒలింపియాడ్ టెస్ట్ నిర్వహించారు. ఎంఈఓ ఆంగోత్ లక్ష్మా నాయక్ నిర్వహించిన పోటీల్లో జెడ్పీ స్కూల్ స్థాయి విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో మొదటి స్థానంలో విద్యార్థిని బెనజీర్ రఫిజా, ద్వితీయ స్థానంలో అంకిత, ఉపన్యాస పోటీల్లో విద్యార్థిని శర్వాణి, ద్వితీయ స్థానంలో సమీన్, తృతీయ స్థానంలో టి.భవాని నిలిచారు.

గూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో శుక్రవారం ఇంగ్లిషు ఒలింపియాడ్ టెస్టు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో వి.శశి, ఎండి.సాయిద్, ఉపన్యాస పోటీల్లో యశ్వంత్ ప్రథమ, మణిదీపిక బహుమతులు అందుకున్నట్లు కన్వీనర్ పి.సాంబయ్య తెలిపారు.

గార్ల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇంగ్లిష్ సబ్జెక్ట్‌పై శుక్రవారం వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి శ్రీహర్ష, ద్వితీయ అయేషా, వకృత్వ పోటీల్లో ప్రథమ తేజశ్రీ, ద్వితీయ సాత్విక్ గెలుచుకున్నారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోకేష్, స్లీవరాజు పాల్గొన్నారు.

కురవి: మండల ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఇంగ్లిష్ ఒలింపియాడ్ మండలస్థాయిలో శుక్రవారం జరిగిన పరీక్షల్లో విద్యార్థులు దైద అమూల్య, వీసం ప్రేమ్‌కుమార్‌లు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం వాహీద్ తెలిపారు. కార్యక్రమంలో మండల వేలూరి శ్యామలాదేవి, కోకన్వీనర్ పగడాల లక్ష్మయ్య, ఉపాధ్యాయులు వెంకన్న, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల విభాగంలో బాలికలు చనస్వి, అక్షయ, బాలురు నలిని ప్రభాత్, చరణ్, గిరిజన సంక్షేమ గురుకుల విభాగంలో హాసిని, రుచిత, తేజస్విని ప్రతిభ కనబరిచినట్లు ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు.

రాష్ట్రస్థాయికి ఎంపిక

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ శుక్రవారం నిర్వహించామని జిల్లా సైన్స్ ఫోరం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు దోనేపల్లి హుస్సేన్, కె.శ్రీధర్ తెలిపారు. రాష్ట్రస్థాయికి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఫోరం కోశాధికారి రామ్మోహన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

మహబూబాబాద్: కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల 2025 పోస్టర్లను కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి టి.జయపాల్‌రెడ్డి, ఎంవీఐలు సాయిచరణ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అమిత్ షాను బర్తరఫ్ చేయాలని నిరసన

గార్ల: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం గార్ల పురవీధుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, సుందర్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రాంసింగ్, అశోక్, హతీరామ్, రాజీవ్‌నాయుడు, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్: అభివృద్ధి పనుల విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో రామచంద్రాపురం కాలనీలో మున్సిపల్ జనరల్ ఫండ్, సీడీపీ నిధుల నుంచి రూ.10లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, డీఈ సీహెచ్ ఉపేందర్, వార్డు కౌన్సిలర్ దండబోయిన వెంకన్న, కౌన్సిలర్ పోతురాజు రాజు, నిమ్మల శ్రీనివాస్, డొలాగర్ శంగర్, శ్రీను పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి చూపించే ప్రభుత్వం

నెల్లికుదురు: మాటలతో కాలయాపన చేయకుండా వేగంగా అభివృద్ధి చేసి చూపించే ప్రభుత్వమని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.60లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. లక్ష్మీపురం శివారు ముకుంద, మంగళితండాలో రూ.2లక్షలతో బోరు మోటార్ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజు, ఎంపీఓ పద్మ, నాయకులు సత్యపాల్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.



మహబూబాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

సంక్షిప్త సమాచారం

ప్రమాదాల నివారణకు సహకరించండి

బయ్యారం: రోడ్డు ప్రమాదాలు తగ్గి ప్రయాణికులు క్షేమంగా ఇంటికి చేరుకునేలా ఆటోడ్రైవర్లు సహకరించాలని ఎస్సై తిరుపతి సూచించారు. బయ్యారంలో శుక్రవారం రోడ్డు ప్రమాదాల నివారణపై ఆటోడ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

మహబూబాబాద్: ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరవధిక దీక్షలో భాగంగా శుక్రవారం సీఎం చిత్రపటానికి దండం పెడుతూ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.వీరన్న, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆకేరువాగు ఆనకట్ట పరిశీలన

చిన్నగూడూరు: వరద ఉధృతితో కొట్టుకుపోయిన మండలంలోని ఆకేరువాగు ఆనకట్టను శుక్రవారం నీటిపారుదల శాఖ ఎస్ఈ నర్సింహరావు, డీఈ పొట్టయ్య పరిశీలించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈలు సందీప్, మేఘన, రాజమణి ఉన్నారు.

బోనస్ అందించాలి

తొర్రూరు రూరల్: సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న బోనస్‌ను సక్రమంగా అందించాలని అఖిల భారత కూలీ సంఘం జిల్లా నాయకుడు ఆలకుంట్ల సాయన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సోమారపుకుంట తండలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, వీరన్న, మంజు, వెంకన్న పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ: సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని హమాలీ యూనియన్ అధ్యక్షుడు నారాయణ డిమాండ్ చేశారు. మరిపెడలోని సివిల్ సప్లై గోదాం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో వెంకన్న, అంజి, కార్తీక్, వెంకటేశ్, బద్రు, హనుమంతు పాల్గొన్నారు.

కార్మికులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

కేసముద్రం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరిస్తూ, వారిపై నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఏఐసీటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ఏఐసీటీయూ జిల్లా ప్రథమ మహాసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మొగిలి, చందర్‌రావు, సాంబయ్య, నర్సయ్య, బిచ్చానాయక్ పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

బయ్యారం: మండల కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన నల్లమాస హరినాథ్ తన పశువుల మేత కోసం ఇంటి సమీపంలో పెట్టుకున్న గడ్డివాముకు శుక్రవారం ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కాగా తన గడ్డివాముకు పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని కొందరు నిప్పుపెట్టారని బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సాయుధ పోరాటంలో వెంకటమల్లు పాత్ర కీలకం

నెహ్రూసెంటర్: తెలంగాణ సాయుధ పోరాటంలో మూసబత్తిని వెంకటమల్లు పాత్ర కీలకమని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. వెంకటమల్లు వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయనస్మారక స్థూపానికి శుక్రవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, నవీన్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్‌కు ఎమ్మెల్యే మురళీ నాయక్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం కాళోజీ వాకర్స్ నూతన 2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

హామీల అమలులో విఫలం

దంతాలపల్లి: హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సంస్థాగత ఎన్నికల సమీక్ష సమావేశంలో పాల్గొన్ని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి భుక్య సంగీత, మండల అధ్యక్షుడు గుండగాని భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు దేవిక పాల్గొన్నారు.

సన్మానం

బయ్యారం: బయ్యారం బాలుర ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన రామోజు సరోజ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంను శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్రాచారి, భిక్షం, లక్ష్మీనారాయణ, రవీందర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల ప్రదర్శన

కురవి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం ఆధ్వర్యంలో శుక్రవారం పరిసరాల పరిశుభ్రతపై పాటలు పాడి అవగహన కల్పించారు. కార్యదర్శి విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఇటీవల బొడ్డుపల్లి లింగయ్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా శుక్రవారం పృథ్వీయూత్ క్లబ్ సభ్యులు బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో ముత్యం శ్రీనివాస్, భాస్కర్, రాజు, రమేష్, అశోక్, ఉపేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

మహబూబాబాద్ రూరల్: జనగామ జిల్లా కొడకండ్ల మండలం రేగుల గ్రామ సమీపంలో కారు చెట్టును ఢీకొట్టిన ప్రమాదంలో మృతిచెందిన బానోత్ సుమన్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అండర్ బ్రిడ్జి వద్ద మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు శుక్రవారం ఆందోళన చేశారు. బానోత్ సుమన్ మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని, మృతుడు సుమన్ వెంట వెళ్లిన నలుగురు వ్యక్తులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుమన్ కారు ప్రమాదంలో మృతి చెందలేదని, కుట్రపూరితంగా హత్యచేశారని ఆరోపించారు. టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, టౌన్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.



బంధువులతో మాట్లాడుతున్న సీఐ సర్వయ్య

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

కురవి: పదోతరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని వందశాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈఓ రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజ్) గ్రామంలోని జెడ్పీహైస్కూల్‌లో మానుకోటకు చెందిన నాళ్ల ఓం ప్రకాష్ అందజేసిన స్టడీ మెటీరియల్‌ను డీఈఓ విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం డీఈఓ మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాలలో నూతనంగా నిర్మించిన బాస్కెట్‌బాల్ కోర్టును ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జానయ్య, దాత నాళ్ల ఓం ప్రకాష్, ఏసీజీఈ మందుల శ్రీరాములు, పీడీ కమల్ కిషోర్, ఉపాధ్యాయులు రఘువేందర్, భద్రు, యాదగిరి, స్వర్ణ, సురేష్, మహేష్, రాము, శ్రీధర్, రాంసింగ్, తదితరులు పాల్గొన్నారు.